e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 07-02-2026 సంపుటి : 1 సంచిక :231 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



### భగవంతుడి ముందు దోషులు...

## మోకరిల్లే వరకు మా యుద్ధం

- వైకాపా హయాంలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టబోం
- తప్పు జరిగినప్పుడు క్షమాపణ చెప్పకుండా తిరిగి తమపైనే దాడి చేస్తున్నారని ఆగ్రహం
- లడ్డూ తయారీలో నెయ్యి వాడలేదని అన్ని నివేదికల్లో తేటతెల్లమైంది..
- ఏ నివేదికలోనూ వైకాపా నేతలకు క్లీన్ చిట్ ఇవ్వలేదు..ఫిష్ ఆయిల్, పందికొవ్వు ఉండే అవకాశాలు
- అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా.. వాస్తవాలు చూసుకోరా..
- నేను, చంద్రబాబు మాట్లాడేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉంటాం..
- ఎట్టి పరిస్థితుల్లోనూ దోషులను వదిలిపెట్టం. ఇది ఇక్కడితో ఆగదు..
- ఏడుకొండలవాడికి వైకాపా నేతలు క్షమాపణ చెప్పాలి..: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

2 లో

**అమరావతి:** వైకాపా హయాంలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. తప్పు జరిగినప్పుడు క్షమాపణ చెప్పకుండా తిరిగి తమపైనే దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నివాసంలో కూటమి నేతల కీలక భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. **అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా...** "లడ్డూ తయారీలో నెయ్యి వాడలేదని అన్ని నివేదికల్లో తేటతెల్లమైంది. ఏ నివేదికలోనూ వైకాపా నేతలకు క్లీన్ చిట్ ఇవ్వలేదు. ఫిష్ ఆయిల్, పందికొవ్వు ఉండే అవకాశాలున్నాయని చెప్పారు. అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా.. వాస్తవాలు చూసుకోరా.. నేను, చంద్రబాబు మాట్లాడేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉంటాం. గతంలో ఎన్‌డీడీబీ నివేదికను సీఎం మాకు చదివి వినిపించారు. జంతుకొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశం. ప్రజలు మాకు ఐదేళ్ల అవకాశం




### నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం

## పూర్తి చేయాలి..

### సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ :** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వాదనలు వినిపించి విచారణను ముగించింది.

**గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్...** ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

**తెలంగాణలో పోలీస్ పరిపాలనపై ప్రభావం...** సుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

### ఎఫ్అండ్ఓ సట్టా మార్కెట్ లాంటిది..అందుకే..

# ట్యాక్స్ పెంపు..!!


## స్టాక్‌మార్కెట్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది

### మార్కెట్ ఒడుదొడుకులు ఎదుర్కొంటున్న వేళ ఎస్‌టీటీ పెంచడం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది

- ఈ పెంపు నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించుకున్నారు
- ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ అనేది సట్టా మార్కెట్ లాటింది
- ఈ స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌లో పాల్గొని 90 శాతం మంది వరకు చేతులు కాల్చుకున్నారు
- ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌కు సంబంధించి మాత్రమే ఎస్‌టీటీ పెంచాం
- ఈక్విటీలపై వచ్చే ఆదాయంపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పెంచే ఉద్దేశమేదీ లేదు
- నిజాయతీగా పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించేవారిని నిరాశపరిచే ఉద్దేశమేదీ లేదు
- ఈక్విటీలపై పన్ను విధించే ఆలోచన ఏదీ లేదని పునరుద్ఘాటించారు
- రూపాయి విలువను మార్కెట్ శక్తులే నిర్ణయిస్తాయి
- భారీ హెచ్చుతగ్గులు ఉంటేనే ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటుంది : నిర్మలా సీతారామన్

2 లో

ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (STT) పెంచుతూ ఇటీవల కేంద్రం బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దీంతో ఆ రోజు స్టాక్ మార్కెట్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది. మార్కెట్ ఒడుదొడుకులు ఎదుర్కొంటున్న వేళ ఎస్‌టీటీ పెంచడం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అయితే, ఈ పెంపు నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించుకున్నారు. ఎఫ్అండ్ ఓ ట్రేడింగ్ అనేది సట్టా మార్కెట్ లాంటిదని, అందుకే ఎస్‌టీటీ పెంచాల్సి వచ్చిందన్నారు. ఈ మేరకు 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. "ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ అనేది సట్టా మార్కెట్ (అధిక రిస్క్‌తో కూడిన ట్రేడింగ్. ఓ విధంగా జూదం) లాటింది. ఇక్కడ చాలామంది నష్టపోతున్నారు. ఈ స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌లో పాల్గొని 90 శాతం మంది వరకు చేతులు కాల్చుకున్నారు. అందుకే ఎస్‌టీటీ పెంచాల్సి వచ్చింది. అందుకే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌కు సంబంధించి మాత్రమే ఎస్‌టీటీ పెంచాం. మిగిలిన వాటి జోలికి వెళ్లలేదు" అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఈక్విటీలపై వచ్చే ఆదాయంపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పెంచే ఉద్దేశమేదీ లేదని ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నిజాయతీగా పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించేవారిని నిరాశపరిచే ఉద్దేశమేదీ లేదన్నారు. ఈక్విటీలపై



### నల్లరాయి అక్రమ తవ్వకాలతో...

# జాతీయ రహదారి నిర్మాణ పనులు

- బాంబులతో మన్యం గుండెను చీల్చేస్తున్న వైనం
- వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు-అనుమతులు ఇచ్చిన సర్పంచ్
- పీసా కమిటీ తీర్మానాలు తుంగలో తగ్గుతున్న కాంట్రాక్టర్లు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 516 జాతీయ





రహదారి నిర్మాణం పనులలో జిమాడుగుల మండలంలోని మధురిమామిడి వద్ద నల్లరాయి క్వారీలు,తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయని స్థానిక గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జిమాడుగుల నుండి లంబసింగి వరకు కాంట్రాక్టర్ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు వ్యవహార శైలి ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తుంది. రోడ్ల నిర్మాణాల పేరిట కోట్ల విలువ చేసే నల్ల రాయి సంపదను అక్రమంగా దోచుకుంటూ పోతున్నారు. బినామీ పేర్లతో మధుర మామిడి చుట్టుపక్కల మాఫియా చలామణి అవుతూ కొండలను సైతం పిండి చేసి ప్రకృతికి నష్టం చేకూరుతున్న పరిస్థితి కొనసాగుతుంది. ఈ అక్రమాలకు అడ్డుకట్ట చేయాల్సిన అధికారులు, గుత్తెదారుల ప్రలోభాల మైకంలో పడి మైనింగ్ మాఫియాలకు సహకరిస్తున్నట్లు ఆ రోపణలు వస్తున్నాయి.నల్లరాయి క్వారీ తవ్వ కాలు జరుగుతున్న పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్న ప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ అక్రమాలపై ఎక్కువ మాట్లాడిన వ్యక్తులను నయన,బయానా బజ్జగించి, బుజ్జగింపులకు లొంగకుంటే కాసులు ఎరవేసి, అప్పటికి పరి స్థితి అనుకూలంగా లేకపోతే బెదిరింపులకు సై తం దిగుతూ అడ్డుపడ్డ వారి నోళ్లు మూయిస్తు న్నారని చుట్టుపక్కల గ్రామాల్లో వినికిడి. ఈ క్వారీ విషయంలో అధికారులు,రాజకీయ నాయకులు కూడా మైనింగ్ మాఫియాకు అండదండలుగా నిలుస్తున్నారని, జిమాడుగుల మండలం మధురుమామిడి, భూమి బొడ్డు, ఉరుము, రీమాలి గ్రామాల సమీపంలో నల్లరాయి క్వారీ తవ్వకాలు జాతీయ రహదారి 516 ఈ అధికారుల ఆధ్వర్యంలో, గుత్తేదారుడు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించైనప్పటికీ నిలుపుదల చేయకుండ బలవంతంగా తవ్వకాలు జరుపుతున్నట్టు స్థానిక గ్రామాల ప్రజలు అంటున్నారు.గ్రామాల పేసా కమిటీలను కాదని, వేరేచోట పిస్తా కమిటీ వ్యక్తులతో తీర్మానాలు చేయించారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అభివృద్ధి అవసరమే కానీ అభివృద్ధి పేరిట అమాయక గిరిజనుల పంట పొలాలు, పంటలు,గృహాల సైతం కొల్లగొట్టడం ఎంతవరకు సమంజసమని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాక్షేమం కోరే కొంతమంది వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ

..2వ పేజీలో

### దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు

## తీవ్రంగా ఉంటాయ్..!!



### తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా..

- దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోం...
- తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- ప్రజల దృష్టి మరల్చేందుకే మాపై వైకాపా దుష్ప్రచారం..

- బూతులు తిట్టినా మేం భరించాలా.. దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం..
- ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది
- ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం..
- అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం..
- ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం..
- భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని ఆనాడే చాలా స్పష్టంగా చెప్పాం
- వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ పిచ్చి పరాకాష్ఠకు చేరింది..
- విగ్రహాల ధ్వంసాన్ని ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడారు..
- నెయ్యి కల్తీపై 2022లో నివేదిక వస్తే అప్పటి పాలకులు ఎందుకు తొక్కిపెట్టారు
- నేను సీఎం కాగానే ప్రక్షాళన మొదలుపెట్టా...
- పొరపాటు జరుగుతోందని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపాం..
- విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా..
- ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు...
- అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు..
- మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం : సీఎం చంద్రబాబు

2 లో

# నల్లరాయి అక్రమ తవ్వకాలతో...
# జాతీయ రహదారి నిర్మాణ పనులు

**(మొదటిపేజి తరువాయి)** పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమని,గిరిజన ప్రజలకు అన్యాయం జరుగుతుంటే అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అడ్డుకట్ట వెయ్యకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఇప్పటికైనా జి మాడుగుల మండలం సులభం పంచాయతీ మధుర మామిడి గ్రామం వద్ద అక్రమ నల్లరాయి క్వారీపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



**పాత కమిటీ ఆమోదంతోనే క్వారీ తవ్వకాలు...సోలభం పంచాయతీ సర్పంచ్ హనుమంతరావు**

మధురమామిడి వద్ద నల్లరాయి క్వారీ తవ్వకాలకి గ్రామంలో ఆమోదించినప్పుడు ప్రస్తుతం ఉన్న పీసా కమిటీ నియామకం అప్పటికి జరగలేదు.అప్పటికే ఉన్న పాత కమిటీ సభ్యులు ఆమోదంతో తీర్మానం జరిగింది. కానీ ప్రస్తుతం పరిసర గ్రామాల కి చెందిన గిరిజన ప్రజలు కొంతమంది క్వారీ తవ్వకాలకు వ్యతిరేకంగా ఉన్నారు. దీనివల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయని,ఈ తవ్వకాలు నిలిపివేయాలంటూ స్థానిక ప్రజలు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

### ఎఫ్అండ్ఓ సట్టా మార్కెట్ లాంటిది..అందుకే..
# ట్యాక్స్ పెంపు..!!

**(మొదటిపేజి తరువాయి)** పన్ను విధించే ఆలోచన ఏదీ లేదని పునరుద్ఘాటించారు. చాలామంది ప్రజలు బ్యాంకులు, పోస్టాఫీసుల్లోని తమ సేవింగ్స్‌ను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టడం శుభపరిణామమని పేర్కొన్నారు. రూపాయి విలువను మార్కెట్ శక్తులే నిర్ణయిస్తాయని, భారీ హెచ్చుతగ్గులు ఉంటేనే ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

## వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**దిల్లీ:** వివేకానంద రెడ్డి హత్య కేసు తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఆదేశాలను కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లో పూర్తి చేయాలన్న



సీబీఐ కోర్టు ఉత్తర్వును సవరించి.. సాధ్యమైనంత త్వరగా దర్యాప్తును పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు సమయంలో ఇంకా ఎవరినైనా పిలవాల్సివస్తే దానికి ఎలాంటి అడ్డంకులు లేవని జస్టిస్ ఎంఎం సుందరేశ్ స్పష్టం చేశారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో ఆ విషయం స్పష్టంగా ఉన్నందున యథాతథంగా దర్యాప్తు కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

### రోజుకో ఊరు తిరుగుతూ
# పెద్ద పులి హడల్..

**మరో మూడు ఆవులను చంపి..**

**రాజానగరం:** తూర్పుగోదావరి జిల్లాలో గత ఐదు రోజులుగా ప్రజలు, అటవీ అధికారులకు పెద్ద పులి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. రోజుకో ఊరు తిరుగుతూ హడలెత్తిస్తోంది. మంగళవారం రఘునాథపురంలో పశువును చంపిన పులి.. బుధవారం



రాత్రి రాజానగరం మండలంలో మళ్లీ పంజా విసిరింది. పుణ్యక్షేత్రం - జి.యర్రంపాలెం గ్రామాల మధ్య మూడు ఆవులు, ఓ దూడను చంపేసింది. పుణ్యక్షేత్రం గ్రామంలోని ఓ పామాయిల్ తోటలో ఆవును బలితీసుకుంది. అనంతరం జి.యర్రంపాలెంలోని మరో తోటలో రెండు ఆవులు, దూడను చంపింది. గురువారం ఉదయం స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి అధికారులకు తెలిపారు. దీంతో అటవీశాఖ అధికారులతో పాటు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అక్కడికి చేరుకుని పరిశీలించారు. పులి ఎక్కడ ఉందో గుర్తించి బంధించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనికోసం పుణె, దిల్లీ నుంచి నిపుణుల బృందం రాజమహేంద్రవరం చేరుకుంది. పులిని గుర్తిస్తే తుపాకీలో మత్తు ఇంజక్షన్ లోడ్ చేసి షూట్ చేయనున్నారు.


**పులిని పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం...** పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి తెలిపారు. పులిని ఇబ్బంది పెడితే అది రోజుకో గ్రామంలో సంచరిస్తుందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. "పుణె నుంచి నిపుణుల బృందం వచ్చింది. ట్రాప్ కెమెరాలు, థర్మల్ డ్రోన్లు, ఆధునిక పరికరాలు వినియోగిస్తున్నాం. ఎక్కడుందో ఖచ్చితంగా గుర్తించి మత్తుమందు ప్రయోగించి సురక్షితంగా పట్టుకుంటాం. జాతీయ పులుల సంరక్షణ అనుమతులు కూడా లభించాయి"అని తెలిపారు.

### దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు
# తీవ్రంగా ఉంటాయ్

- తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో
- వైకాపా నేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా..
- దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోం...
- తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- ప్రజల దృష్టి మరల్చేందుకే మాపై వైకాపా దుష్ప్రచారం..
- బూతులు తిట్టినా మేం భరించాలా.. దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం..
- ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది
- ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం..
- అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం..
- ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం..
- భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని ఆనాడే చాలా స్పష్టంగా చెప్పాం
- వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ పిచ్చి పరాకాష్ఠకు చేరింది..
- విగ్రహాల ధ్వంసాన్ని ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడారు..
- నెయ్యి కల్తీపై 2022లో నివేదిక వస్తే అప్పటి పాలకులు ఎందుకు తొక్కిపెట్టారు
- నేను సీఎం కాగానే ప్రక్షాళన మొదలుపెట్టా...
- పొరపాటు జరుగుతోందని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపాం..
- విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా..
- ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు...
- అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు..

**మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం : సీఎం చంద్రబాబు**

**అమరావతి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం కీలక భేటీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.



**ప్రజల దృష్టి మరల్చేందుకే మాపై వైకాపా దుష్ప్రచారం..** "తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా.. దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఒకప్పుడు ఏడు కొండలు కాదు.. రెండు కొండలని అసెంబ్లీలో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని ఆనాడే చాలా స్పష్టంగా చెప్పాం. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ పిచ్చి పరాకాష్ఠకు చేరింది. విగ్రహాల ధ్వంసాన్ని ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడారు. తప్పు చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాల్సింది పోయి మాపైనే ఎదురుదాడికి దిగారు.

**నివేదికను ఎందుకు తొక్కిపెట్టారు?...** నెయ్యి కల్తీపై 2022లో నివేదిక వస్తే అప్పటి పాలకులు ఎందుకు తొక్కిపెట్టారు.. తప్పు జరుగుతోందని తెలిసి కూడా దాన్ని కొనసాగించారు. కల్తీ జరుగుతోందని నివేదికలో చాలా స్పష్టంగా చెబితే దాన్ని తొక్కిపెట్టి యథేచ్ఛగా కొనసాగించారు. నేను సీఎం కాగానే ప్రక్షాళన మొదలుపెట్టా. పొరపాటు జరుగుతోందని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపాం. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే నేను ప్రస్తావించా. వైకాపా నేతలకు దేవుడంటే లెక్కలేనితనమనుకోవాలా... విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా.. దేవుడి పవిత్రతను దెబ్బతీయడం మహాపాపం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం" అని చంద్రబాబు అన్నారు.

### భగవంతుడి ముందు దోషులు...
# మోకరిల్లే వరకు మా యుద్ధం

**(మొదటిపేజి తరువాయి)** ఇచ్చినప్పుడు అధికారంలోకి వచ్చిన 2 నెలల్లోనే అసత్యాలు చెబుతామా? కళ్లముందు ఆధారాలు ఉన్నప్పుడు మాట్లాడకపోతే ఎలా అని చెప్పాల్సి వచ్చింది. సాధారణంగా వ్యక్తులు, వర్గాలపై కక్షలుంటాయి. వైకాపా నేతలు మాత్రం భగవంతుడిపై పగ పెట్టుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దోషులను వదిలిపెట్టం. ఇది ఇక్కడితో ఆగదు. ఏడుకొండలవాడికి వైకాపా నేతలు క్షమాపణ చెప్పాలి. భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు మా యుద్ధం కొనసాగుతుంది" అని పవన్ అన్నారు.

**పాలు సరఫరా చేయని సంస్థ.. నెయ్యి ఎలా పంపిణీ చేస్తుంది: పీవీఎన్ మాధవ్**

గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు దిగజారాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. తిరుమల



లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నేతలు వాళ్లకు వాళ్లే క్లీన్‌చిట్ ఇచ్చుకున్నారని చెప్పారు. పాలసేకరణే చేయని డెయిరీ.. నెయ్యి ఎలా పంపిణీ చేస్తుందని ప్రశ్నించారు. "రూ. 320కే నెయ్యి వచ్చే పరిస్థితి ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? నెయ్యి కాని నెయ్యితో లడ్డూ తయారు చేసిన పరిస్థితిని చూశాం. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే తీరును ఏమనాలి? అన్యమతస్థుల ప్రాబల్యంతో ఓటు బ్యాంకు పెంచుకోవాలనేది వాళ్ల లక్ష్యం. నిబంధనలు పట్టించు కోకుండా లడ్డూ ప్రసాదంలో పవిత్రతను తగ్గించేలా చేశారు. నివేదికలను పక్కనపెట్టి అసత్యాలతో సొంత మీడియాలో కథనాలు రాసుకున్నారు"అని మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమెరికా నుంచి మరో గుడ్‌న్యూస్..

**గ్లోబల్ హబ్‌గా భారత్.. చైనా గుత్తాధిపత్యానికి చెక్..!**

ఇప్పటి వరకు ప్రపంచ శక్తి చమురు ద్వారా మాత్రమే నిర్ణయించేవారు. అయితే మారుతున్న కాలానుగుణం అధునిక సంతరించుకుంది. దీంతో ఇకపై కీలకమైన




ఖనిజాల ద్వారా ప్రపంచ శక్తిని నిర్ణయిస్తారు. ఈ దిశలో ఒక పెద్ద మార్పు ఉద్భవించింది. భారతదేశంతో సహా 54 దేశాలతో కలిసి యునైటెడ్ స్టేట్స్ ఒక కొత్త అంతర్జాతీయ ఖనిజ సమూహాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. అరుదైన ఖనిజాలు, ముఖ్యమైన ఖనిజాల భద్రత, సరఫరాపై చైనా పట్టును విచ్ఛిన్నం చేయడమే దీని లక్ష్యం. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 90 శాతం చైనా ఆధిపత్యం చెలాయిస్తుంది. వాషింగ్టన్‌లో జరిగిన 2026 క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశానికి అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్, ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ హాజరయ్యారు. ఈ కొత్త ఖనిజ కూటమిలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ భారతదేశం వైపు ఉండటం స్పష్టం చేసింది. ఇందు కోసం రెండు ప్రధాన వేదికలు సృష్టించారు. మొదటిది FORGE, ఇది మునుపటి ఖనిజ భద్రతా భాగస్వామ్యాన్ని భర్తీ చేస్తుంది. దీని లక్ష్యం ఖనిజాల ధర, సరఫరాను భద్రపరచడంతోపాటు స్థిరీకరించడం. ప్రస్తుతం, దక్షిణ కొరియాకు ఈ బాధ్యత అప్పగించారు. రెండవ వేదిక పాక్స్ సిలికా, ఇది సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హైటెక్ పరిశ్రమలకు అవసరమైన ఖనిజాల సరఫరాను చైనా నుండి విశ్వసనీయ దేశాలకు మార్చడానికి పనిచేస్తుంది. ఇందులో భారతదేశం బలమైన మూల స్తంభంగా భావిస్తున్నారు.

**భారతదేశానికి ఉన్న గొప్ప అవకాశం ఏమిటి?..** ఇది భారతదేశానికి ఒక ప్రధాన అవకాశం. భారతదేశం ఇకపై ఖనిజాల కొనుగోలుదారుగా మాత్రమే ఉండదు. కానీ వాటిని శుద్ధి చేయడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రపంచ కేంద్రంగా మారుతుంది. చైనా కంటే భారతదేశం వంటి విశ్వసనీయ భాగస్వాములలో ఖనిజ తవ్వకాలు, శుద్ధిలో సుమారు 30 బిలియన్ డాలర్లను పెట్టుబడి పెడతామని అమెరికా స్పష్టంగా పేర్కొంది.

# 22 ఏళ్ళలో ఇదే తొలిసారి..

**ప్రధానమంత్రి సమాధానం లేకుండానే ధన్యవాద తీర్మానాన్ని ఆమోదం!**

గురువారం (ఫిబ్రవరి 05) పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఏడవ రోజు. బడ్జెట్ సమావేశాల్లో ఏడవ రోజున, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభలో గగ్గోలు మధ్య వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. దాదాపు 22 సంవత్సరాలలో ప్రధానమంత్రి ప్రసంగం లేకుండా ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించడం ఇదే మొదటిసారి. అయితే, ప్రధాని



మోదీ ప్రసంగించకపోవడానికి వెనుక కారణం ఇప్పుడు వెల్లడైంది. ప్రధాని మోదీపై భౌతికంగా దాడి చేయడానికి కాంగ్రెస్ సిద్ధమైందని బీజేపీ నేతలు ఆరోపించారు. అందుకే ఆ ప్రసంగం చేయలేదని తెలుస్తోంది. లోక్‌సభ సెక్రటేరియట్ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రధానమంత్రి లోక్‌సభలో మాట్లాడకపోవడం చాలా అరుదైనది. వాస్తవానికి, కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ప్రధానమంత్రిపై భౌతికంగా దాడి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం ఉంది. అందువల్ల, ముందుజాగ్రత్తగా కాంగ్రెస్ మహిళా ఎంపీలను కవచాలుగా ముందుకు పంపారు. ప్రధానమంత్రి పార్లమెంటులో ఉండి ప్రసంగం చేయడానికి అందుబాటులో ఉన్నప్పటికీ, స్పీకర్ సభను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నారు. లోక్‌సభ సెక్రటేరియట్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రధాని మోదీ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి. అయితే, ప్రతిపక్షాలు ప్రారంభం నుండే గందరగోళం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోదీని సభలో ఇరుకున పెట్టాలని ప్లాన్ చేసింది. ఈ విషయంపై ఇప్పటికే సీనియర్ కాంగ్రెస్ నాయకులతో అనేక చర్చలు జరిగాయి. అయితే, వారు మొండికేశారు. అధికారులు, సెక్రటేరియట్ వర్గాలు అనేకసార్లు వారిని ఒప్పించడానికి ప్రయత్నించారు. కానీ వారు నిరాకరించారు. అందుకే లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని మోదీ మాట్లాడలేకపోయారు. ప్రధాని మోదీపై భౌతికంగా దాడి చేయడానికి కాంగ్రెస్ మహిళా ఎంపీలను కవచాలుగా ఉపయోగించుకుందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ ఆరోపించారు. మహిళా ఎంపీలను కవచాలుగా ఉపయోగించి మొత్తం పథకం రూపొందించారు. దాడి చేయాలనే ఏకైక ఉద్దేశ్యంతోనే పార్లమెంటుకు వచ్చారు. పార్లమెంటులో ప్రధానమంత్రి కుర్చీని చుట్టుముట్టి ఆయనపై దాడి చేయాలనుకుంటున్నారని మనోజ్ తివారీ అన్నారు.

## రైతు భరోసా, కొత్త ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్ గుడ్‌న్యూస్..

**ముహూర్తం ఫిక్స్.. అకౌంట్లోకి అప్పుడే..**

**తెలంగాణలో రైతు భరోసా నిధులు, కొత్త ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ అయింది. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ కానున్నాయి. ఇక కొత్త ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు మంజూరు అవుతాయనే దానిపై రేవంత్ క్లారిటీ ఇచ్చారు.**



తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి భారీ శుభవార్త అందించారు. తెలంగాణలోని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నారు. జనవరిలో సంక్రాంతి పండుగకు ముందే జమ చేయాల్సి ఉన్నప్పటికీ.. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. ఫిబ్రవరి తొలివారంలో అయినా జమ అవుతాయని భావించిన రైతులకు నిరాశే ఎదురైంది. వీటిని ఎప్పుడు జమ చేస్తామనే దానిపై స్వయంగా రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇక కొత్త ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం రాష్ట్రంలోని చాలామంది ప్రజలు ఎదురుచూస్తుండగా.. రెండో విడత లబ్ధిదారుల జాబితా విడుదలపై కూడా సీఎం క్లారిటీ ఇచ్చారు. ఇలా ప్రజలకు రెండు పథకాలపై తాజాగా రేవంత్ స్పష్టతిచ్చారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి.

- ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం
- రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి.
- ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కు ఎం. నాగులపల్లిలో పాడికోసం, మొక్కజొన్న రైతులు తీవ్ర నిరసన.
- మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం..




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి.ప్రభాకర్

మన వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, మన వ్యవసాయాన్ని కాపాడాలని,రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు,మొక్కజొన్న రైతులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మన వ్యవసాయాన్ని నాశనం చేసే అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నదని విమర్శించారు. ఈ అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు,కూరగాయలు తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని, మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక అని అన్నారు. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయన్నారు. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం చతికిలబడుతుందన్నారు. దేశంలోని 9 కోట్ల మంది పాడి రైతులు దివాలా తీస్తారన్నారు. మనదేశంలోకి వచ్చే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవన్నారు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుందని చెప్పారు. మన ఎగుమతులు నిలిచిపోతాయని, మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వచ్చి మన వ్యవసాయం సర్వనాశనం అవుతుందని అందుకే ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం రాంబాబు, పాల రైతులు, మొక్కజొన్న రైతులు గారపాటి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటేశ్వరరావు, భీమడోలు ధర్మరాజు, పోలుకొండ నాగరాజు, పదిలం కృష్ణారావు, వీరవల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

# మా..ఆర్ అండ్ ఆర్ కాలని మాకే ఇప్పించండి

- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు కివ్వాక నిర్వాసితులు వినతి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి.ప్రభాకర్

కుక్కునూరు మండలంలోని కివ్వాక గ్రామం, పోలవరం నిర్వాసిత మొదటి కాంటూరు లో పునరావాసం కల్పించే గ్రామం.నిర్వాసిత గ్రామాల ప్రజలకు జంగారెడ్డిగూడెం మండలం, తాడ్వాయి పంచాయతీ,చల్లవారిగూడెంలో పోలవరం నిర్వాసితులకు పునరావాస కాలనీలు నిర్మిస్తున్నారు.అందులో భాగంగా కివ్వాక గ్రామానికి మొదటిగా తాడ్వాయి కాలనీ లో ప్రధాన రహదారి పక్కన ఎత్తు అయిన మెరక ప్రాంతంలో కేటాయించారు.ఇదే మీ కాలనీ అని కట్టిన గృహాలను కివ్వాక నిర్వాసితులకు చూపించారు. దానికి కివ్వాక గ్రామ నిర్వాసితులు అంగీకారాన్ని తెలిపారు.అప్పటి ప్రభుత్వం వారు ఒప్పందం పత్రాలపై సంతకాలు కూడా చేశారు. కానీ ఆ తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం హయంలో కివ్వాక కి మొదటగా కేటాయించిన కాలనీను మార్చి వేరే గ్రామాలకి అప్పగించారు. ఈ నిర్ణయంతో కివ్వాక గ్రామ నిర్వాసితులు అప్పట్లోనే వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు.అప్పటి వైసీపీ నాయకులు, అధికారులు కివ్వాక నిర్వాసితుల మొరను పెడచెవిన పెట్టారు.కనుక ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా మాకు కేటాయించిన గృహాలను తిరిగి మాకే అప్పగించాలని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో



ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మాకు ఇస్తున్న కాలనీ వద్దు అని, అది పూర్తిగా ప్రధాన రహదారికి దూరంగా ఉండి, బాగా పల్లంగా ఉండటం వల్ల చినుకు పడితే అన్నీ కాలనీల నీరు అక్కడికి చేరి చెరువును తలపిస్తుంది, అని అందుకే మాకు మొదటిగా చూపిన మా కాలనీ మాకే కావాలి అని ఎమ్మెల్యేకు తమగోడు వెళ్ళబోసుకున్నారు. సమస్య విన్న ఎమ్మెల్యే స్పందిస్తూ త్యాగధనులైన నిర్వాసితులకు ఎంత ఇచ్చిన అది తక్కువే అవుతుందని,మీకు నచ్చిన ప్రదేశంలో, నచ్చిన విధంగా కాలనీలను కొట్టించి ఇస్తేనే అది న్యాయమని అన్నారు.మీ కివ్వాక గ్రామ నిర్వాసితులకు నివాసయోగ్యమైన మంచి కాలనీ ఇప్పించటానికి కృషి చేస్తాను నిర్వాసితులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లొ జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ,నాయకులు చల్ల కోటి,టీడీపీ గ్రామ కన్వినర్ దండబత్తుల నరసింహ రావు,గ్రామస్థులు చిలకల మల్లయ్య, కొల్లు సూర్యారావు, కానేని దుర్గయ్య, లక్ష్మణరావు, శ్రీను, ఆవుల వెంకటేశ్వర రావు,ఇనుమల గోపరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై మంత్రి సమీక్ష
# - ఘనంగా జరపాలని ఎమ్మెల్యే పిలుపు

- అన్ని శాఖల సమన్వయంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6, గాయత్రి వార్తలు:రిపోర్టర్: రంజిత్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమన్వయంతో విజయవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు ,ఈనెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని బ్రహ్మగుడి వద్ద శు క్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుపతి




జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్ లాల్, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొని అన్ని శాఖల అధికారులతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఏర్పాట్లలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోవాలని భక్తులందరికీ సజావుగా,సంతృప్తికరంగా దైవ దర్శనం కల్పించినపుడే ప్రభుత్వ చర్యలు విజయవంతమవుతాయని పేర్కొనన్నారు,మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని,అత్యవసర వైద్య సేవలు,అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు,మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు.సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి , బోర్డ్ సభ్యులు వాకిచర్ల గుర్రప్ప శెట్టి, గాజుపాకుల గోపీనాథ్, రజిని, హేమావతి, సావిత్రి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఎఈవో మోహన్,ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ ద్వారా గ్యాస్ సరఫరా

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్,బి.ప్రభాకర్

రాష్ట్రంలో తొలిసారిగా ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం,ఆగిరిపల్లి గ్రామంలో మెగా గ్యాస్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి స్మార్ట్ మీటర్ ద్వారా గ్యాస్ సరఫరా చేసే నూతన కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్యాస్ అయిపోతే గ్యాస్ సిలిండర్ కోసం ఒకటి రెండు రోజులు లేదా కొన్ని గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇకపై ఈ స్మార్ట్ మీటర్ గ్యాస్ కనెక్షన్ ద్వారా మొబైల్ రీఛార్జ్ చేసిన వెంటనే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇది ప్రజలకు సమయం ఆదా చేయడమే కాకుండా సులభమైన, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో మొదటిసారిగా ఆగిరిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ సౌకర్యం విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పనులు ఎన్నైనా ప్రజా దర్బార్ ఆగదు

- మహాశివరాత్రి ఏర్పాట్లతో పాటు ప్రజా దర్బార్
- ప్రజల కోసం క్యాంపు కార్యాలయ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉన్నాయి - బొజ్జల

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరోసారి తన ప్రజా అనురాగాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తిలోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఆయన, నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఎంత విస్తృతంగా ఉన్నా, ప్రజల కష్టాలను వినేందుకు తన క్యాంపు కార్యాలయ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారం చూపడమే తన పాలన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్న విశ్వాసంతో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# గంగమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన గాలి మురళి నాయుడు

తొట్టంబేడు, ఫిబ్రవరి 06, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



మండల సీనియర్ పాత్రికేయులు గంధం మునిచంద్ర మాతృమూర్తి గంధం గంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం గంధం మునిచంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యం చెప్పారు. గంధం మునిచంద్ర కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఫోన్ ద్వారా గంధం మునిచంద్రును పరామర్శించారు. గంగమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి

గాయత్రి వార్తలు



కూటమి ప్రభుత్వం విలువలకు కట్టుబడి పని చేసే ప్రభుత్వమని, ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన అనంతరం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కొమరోలు మండలం లో నూతనంగా రూ 3.60.కోట్ల తో నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ వద్ద పూజలు నిర్వహించి అనంతరం సబ్ స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లో వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

# గ్రామ ప్రజల ఆనందోత్సాల నడుమ నూతన రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మరియు శాసనసభ్యులు ముత్తుముల

గాయత్రి వార్తలు



కంభం మండలం ఎల్. కోట గ్రామంలో ఎన్నో ఏళ్లగా సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాసనసభ్యులు వారి సమస్యలను తెలుసుకొని వెంటనే ఎల్. కోట నుండి ఒంగోలు హైవే వరకు 5 కోట్ల రూపాయలతో నూతన రోడ్డు మంజూరు చేసి నేడు ప్రారంభోత్సవానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది ముందుగా మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా భావించే నందమూరి తారక రామారావు కి పూలమాల వేసి రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు ఇందులో భాగంగా గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని హారతులు మేళ తాళాలతో వారికి సాగర స్వాగతం పలికారు మా చిరకాల సమస్య ఇంత త్వరితగతిన పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో నియోజకవర్గం , కంబం మండల కూటమి ప్రభుత్వం నాయకులు , గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు భారీగా ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గాయత్రి వార్తలు

పుల్కల్ మండలం లోని సీఎం సహాయ నిది తో పేద మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గొంగ్లూర్ రాం చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దాయి పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు వరం అయినటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వారికి కుటుంబ పాలిట ఓ దైవంగా నిలుస్తుందని అన్నారు. మొత్తం విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం లక్ష్మారెడ్డి, ఇసోజిపేట్ గోవర్ధన్, ముద్దాయి పేట కమల్ రెడ్డి, బగొంగ్లూర్ రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎం ప్రవీణ శ్రీనివాస్. ఉప సర్పంచ్ పిజి సత్యనారాయణ, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ రాఘవేందర్ రెడ్డి, చంద్రయ్య, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రాయికోడ్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

గాయత్రి వార్తలు



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లో ఇటీవల మండల నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు నదరి రమేష్, ఉపాధ్యక్షులు సాయిరాం శెట్కార్, ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ కార్యాలయం లో ఛైర్మెన్ సతీష్ కుమార్ (ప్రభాకర్ రావు )వైస్ ఛైర్మెన్ భీమన్న లు ప్రెస్ క్లబ్ నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు అక్షంతలు వేసి ఆశీర్వచనం చేశారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, నాయకులు బి. సంగమేశ్వర్ పాటిల్ తదితరులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి లో జర్నలిస్టు నాయకులు మరింత భాగస్వాములై తమ వృత్తిని కొనసాగించాలన్నారు. త్వరలో నిర్వహించే జాతర ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ ఆలయ కార్యక్రమాల కవరేజ్, ఆలయ అభివృద్ధి కి తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఆలయ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, ధర్మకర్తల మండలి సభ్యులకు,నాయకులకు, అర్చకులకు, సిబ్బందికి నూతన ప్రెస్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో ధర్మకర్తల మండలి సభ్యులు బసంతి, వీరయ్య స్వామి, నాయకులు, అర్చకులు, సిబ్బంది సంగమేశ్వర్ పాటిల్, డాక్టర్ వెంకటేశం, సంగన్న,ఇందూరి కృష్ణ,సందీప్ స్వామి, బస్వరాజ్ స్వామి, మఠం బస్వరాజ్ స్వామి తదితరులు ఉన్నారు.

# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721

గాయత్రి వార్తలు



జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు.హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు.

## ప్రచారం లో దూసుపోతున్న స్వాతంత్ర అభ్యర్థి మాజీద్

గాయత్రి వార్తలు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో కోహీర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం జోరు అందుకుంది ఎనిమిదవ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి మాజీద్ మాట్లాడుతూ వార్డులో ని ప్రజల కు అందుబాటులో ఉండి సమస్యలు తీర్చే విదంగా కృషి చేస్తాను అన్నారు తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయి వార్డు అభివృద్ధి కి ఖర్చు చేస్తాను అన్నారు

# పోలీస్ సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

- ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

ఏలూరు జిల్లా తడికల పూడి ఫైరింగ్ రేంజ్ లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ యాన్యువల్ క్రైమ్ మీటింగ్ ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తడికలపూడి ఫైరింగ్ రేంజ్ లో శుక్రవారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు ముఖ్య అతిథిగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్. సూర్య చంద్ర రావు, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ ఆర్.సుస్మిత , ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫైరింగ్ ప్రాక్టీస్ వల్ల పోలీసు సిబ్బందిలో ఆత్మ విశ్వాసం, నైపుణ్యం, అప్రమత్తత పెరుగుతాయని, అత్యవసర పరిస్థితుల్లో ఆయుధాల వినియోగం పై పూర్తి అవగాహన కలుగుతుందని అధికారులకు తెలియచేశారు.

- ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి :





ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. శారీరకంగా మానసికంగా ఎల్ల ప్పుడూ సిద్ధంగా ఉండాలని, అందుకోసం ఫైరింగ్ ప్రాక్టీస్ ను ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తప్పనిసరిగా వినియోగించుకుని తమ వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగు పరుచు కోవాలని సూచించారు. ప్రజా భద్రత దృష్ట్యా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగు తాయని మిగతా పోలీస్ అధికారులు తెలిపారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కుమార్ జిల్లా లో అన్ని సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సీఐ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# యోగివేమన సమాధి - దేవాలయాన్ని దర్శించిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

- యోగివేమన తత్వం సమాజానికి దిక్సూచి

అమరావతి

గాయత్రి వార్తలు పేపర్ 7 ఫిబ్రవరి

ఈ మేరకు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు రెండు రోజుల శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం సాయంత్రం ప్రజా కవి తాత్వికుడు సామాజిక విప్లవకారుడు యోగివేమన సమాధిని దేవాలయమును కటారుపల్లి గాండ్లపెంట మండలం శ్రీ సత్య సాయి జిల్లా లో సందర్శించారు ప్రార్ధన





చేశారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ యోగి వేమనగా ప్రసిద్ధి చెందిన వేమన తెలుగు భాషలో ఒక భారతీయ తత్వవేత్త కాక "విశ్వదాభి రామ వినుర వేమ"తో ముగిసే సరళమైన, ప్రత్యక్ష కవితలకు ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత తెలుగు కవి, తత్వవేత్త మరియు సంఘ సంస్కర్త అని ఆయన కవితలు సరళమైన భాష మరియు స్థానిక భాషల వాడకానికి ప్రసిద్ధి చెందాయి అని అన్నారు అవి యోగా , జ్ఞానం మరియు నైతికత అంశాలను చర్చిస్తాయి అని తెలిపారు యోగి, తత్వవేత్త, సామాజిక యోగి వేమన కవితలలోని అనేక పంక్తులు ఇప్పుడు తెలుగు ప్రజల వ్యావహారిక పదబంధాలుగా మారాయి అని ఆయన దాదాపు 30,000 కవితలను రాసిన గొప్ప కవి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, తిమ్మమాంబ బంధు గణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంగరాజు లేపాక్ష, గంగరాజు హరినాథ్ బాబు, మేకలచెరువు సిద్దయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ బోయకొండ గంగమ్మ టెంపుల్ కార్యనిర్వహణాధికారి ఎద్దుల రామలింగ మోహన్, తదితరులు పాల్గొన్నారు

## 132/33 kV సబ్ స్టేషన్ ను పరిశీలించిన విద్యుత్ మంత్రి గొట్టిపాటి మరియు శాసనసభ్యులు ముత్తుముల

గాయత్రి వార్తలు



గిద్దలూరు పట్టణంలోని 132/33 విద్యుత్ కార్యాలయాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు సబ్ స్టేషన్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో మంత్రి వివరాలు తెలుసుకున్నారు ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు, ట్రాన్స్ ఫార్మర్ లు , మరమ్మతులు చేయాలని అభివృద్ధి కి సంబంధించిన ఏ విషయం అయినా శాసనసభ్యులు దృష్టికి తీసుకురావాలి అని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో రాజ గోపాల్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అమీన్, కిషోర్ కుమార్, సత్య ప్రసాద్, క్రిష్ణ రెడ్డి, రవిశంకర్ , అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ కుమార్, సుబ్రమణ్యం. విద్యుత్ శాఖ అధికారులు , పట్టణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కాలంనాటి ప్రజల రోడ్డు సమస్య నెరవేర్చిన శాసనసభ్యులు ముత్తుముల

గాయత్రి వార్తలు



రాచర్ల మండలం గౌతవరం గ్రామానికి చెందిన ప్రజలు సరైన రోడ్డు మార్గం లేదని ఎన్నో ఏళ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్ మరియు గ్రామ ప్రజలు శాసనసభ్యులు అశోక్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే 73 లక్షల రూపాయలతో అనుమలపల్లె నుండి గౌతవరం వరకు జ.జ రోడ్డు మంజూరు చేసి నేడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసినారు మా గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన సందర్భంగా మండల నాయకులు, పంచాయతీ , గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో రాచర్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటరి మహిళపై అత్యాచారం చేయబోయి ఆమెను చంపిన నిందితుడు అరెస్ట్...

- కేసులో సంచలన విషాయాలు వెల్లడించిన కనిగిరి డిఎస్పి సాయిఈశ్వర్ ...
- ముద్దాయికి పలువురు మహిళలతో అక్రమ సంబందం...
- మహిళలను చంపి ఆధారాలు దొరక్కుండా జాగ్రత్త పడ్డా నిందితుడు...
- ఎట్టకేలకు విఆర్వోముందు లొంగిపోయిన నిందితుడు....

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా పొదిలి మండలం గొగినేనివారి పాలెం గ్రామంలో ఒంటిరి మహిళను హత్య చేసి ఆధారాలు దొరక్కుండా దాదాపు రెండు నెలలనుంచి తప్పించుకోని తిరుగుతు పోలీసులు దర్యాప్తు ముమ్మరం కావడంతో ఎట్టకేలకు నిందితుడు ఎం.ఏడుకొండలు విఆర్వో ముందు లొంగిపోవడం జరిగింది. నిందితుడు పలువురు మహిళలతో ఆక్రమ సంబంధం కొనసాగిస్తు ఒంటరి మహిళ పై కన్నేసి ఆమె ఒప్పుకొక పొవడంతో ఆమెను తాడుతో గొంతుబిగించి అతి దారుణంగా చంపడం జరిగింది.కేసు నమోదు చేసుకొన్న పొలీసులు అన్ని కొణాల్లో దర్యాప్తు ముమ్మరం చేయడంతో ఎట్టకేలకు పొలీసులు పట్టుకుంటారని గ్రహించిన నిందితుడు విఆర్వోఓ ముందు లొంగిపొయ్యాడు.ఈ కేసులో కిలకంగా వ్యవహరించి నిందితున్ని కనిపెట్టిన పొదిలి కానిస్టేబుల్స్ షాకిర్,కొటిని డిఎస్పి అభినందించారు.ఈ సమావేశంలో పొదిలి సి.ఐ రాజేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన రోడ్డు మార్గం ప్రారంభోత్సవం లో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి రవి కుమార్ మరియు శాసనసభ్యులు ముత్తుముల

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా కంబం మండలం తురిమెళ్ల గ్రామంలో జ జ రోడ్డు ప్రారంభోత్సవం మరియు నర్సిరెడ్డి పల్లె గ్రామానికి నూతన రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు, గిద్దలూరు నియోజకవర్గ జెనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లం కొండ సాయిబాబా పాల్గొన్నారు. గ్రామస్థులు మేళ తాళాలతో సాగర స్వాగతం పలికారు ఇకపై తురుమెళ్ళ , నర్సిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని విధాలుగా రోడ్లు , కరెంట్ సరఫరా సమస్యలు ఏమి ఉండవు అని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో సర్పంచ్ , కంభం మండల కూటమి, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.